సీమకిరణం
కర్నూలు నంద్యాల
తెలుగు దినపత్రిక
www.seemakiranam.com, www.seemakiranamnews.com



## గ్రామపంచాయతీ వారి
# ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు





**ప్యాపిలి మార్చి 25(సీమ కిరణం న్యూస్):** వేసవిలో బాటసారులు, ప్రయాణికుల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మెయిన్ రోడ్ లో గ్రామ పంచాయతీ వారి ఆధ్వర్యంలో ఎంపీడీవో శ్రీనివాసరావు చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్, జివిస్డబ్ల్యూఎస్ శివకుమార్ గౌడ్, జూనియర్ నాయకులు మునిస్వామి, నాగార్జున గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్లు పట్టివేత



**పామిడి, మార్చి 25 (సీమ కిరణం న్యూస్):** పట్టణంలోని ఫాస్ట్ ఫుడ్, టీ స్టాల్స్, హోటళ్లల్లో అక్రమంగా డొమెస్టిక్ సిలండర్లను వినియోగిస్తుండడంతో బుధవారం తహసీల్దార్ షర్మిల వీఆర్వోలతో కలిసి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదు భారత్, 17 ఇం డేన్ గ్యాస్ సిలిండర్లను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. కమర్షియల్ సిలిండర్ల కాకుం డా డొమెస్టిక్ సిలిండర్లు వినియోగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని తహసీల్దార్ షర్మిల హెచ్చరించారు. పట్టుబడిన గ్యాస్ సిలిండర్లను ఇండేన్ గోడౌన్లో భద్రపరుస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు ఎర్రనా గప్ప, గోపాల్ రెడ్డి, భాగ్యమ్మ, జ్యోత్స్న, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి కుటుంబానికి అండగా అమ్మ ఫౌండేషన్



**ములుగు ప్రతినిధి మార్చి 25 (సీమ కిరణం న్యూస్):**వాజేడు మండలం కోయవీరాపురం అనే గ్రామంలో దుబ్బ అశోక్ వ్యవసాయ కూలి అత్యంత నిరుపేద ఆదివాసి కుటుంబం దుబ్బ అశోక్ 35 సంవత్సరాలు అనారోగ్య కారణాలతో అకాల మరణం చెందారు వారి నాలుగు సంవత్సరాల పాప భార్య,తల్లి ,అనాథలై పూట గడవడమే కష్టంగా ఉందని ఆ గ్రామ యువత అమ్మ ఫౌండేషన్ కి తెలియజేయగా వెనువెంటనే అమ్మ ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ కృష్ణ బాబు పీర్ల ఆదేశాల మేరకు ఫౌండేషన్ సభ్యులు బట్టి విజయ్ కుమార్ మరియు దుర్గారావు గ ఆధ్వర్యంలో కోయ వీరాపురం గ్రామానికి చేరుకొని దుబ్బ అశోక్ కుటుంబాన్ని పరామర్శించి వారికి మేమున్నామని ధైర్యం చెప్పి వారికి అత్యవసరంగా నాలుగు వేల విలువగల నిత్యవసర సలుపులు ఒక మూడు వేల రూపాయలు ఆ కుటుంబానికి ఇచ్చి ఆ భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని మీకు రాబోయే రోజులలో మరింత సహకారం అందిస్తామని ధైర్యాన్ని కోల్పోవద్దని ఆ కుటుంబానికి నచ్చజెప్పినారు, కార్యక్రమంలో కోయ వీరాపురం యువత ఉయిక వంశీ సాయిబాబు వేణు రాకేష్ సుధాకర్ మరియు గ్రామ పెద్దలు స్పిరిట్ ఆఫ్ అమ్మ ఫౌండేషన్ టీమ్ పాల్గొన్నారు.

## బడ్జెట్ అవుట్‌రీచ్ సమావేశాలను
# విజయవంతంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.



**కర్నూలు ప్రతినిధి మార్చి 25 (సీమ కిరణం న్యూస్):** బడ్జెట్ అవుట్‌రీచ్ సమావేశాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో బడ్జెట్ ఔట్ రీచ్ ప్రోగ్రామ్ కు సంబంధించి జిల్లా అధికారులతో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం మార్చి 30 నుంచి ఏప్రిల్ 4 వరకు బడ్జెట్ అవుట్‌రీచ్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. నిర్దేశించిన తేదీన జిల్లా స్థాయి సమావేశాన్ని జిల్లా ఇన్చార్జ్ మంత్రి అధ్యక్షతన నిర్వహిస్తామన్నారు. ఇందులో జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు. నియోజకవర్గ స్థాయి సమావేశాలను నియోజకవర్గ ప్రత్యేక అధికారులు నిర్వహించాలన్నారు. 2026-27 సంవత్సరానికి గాను ఆయా శాఖలకు కేటాయించిన బడ్జెట్ వివరాలతో పాటు స్వర్ణాంధ్ర విజన్ కు సంబంధించిన కేపీస్ (కీ పెర్ఫార్మన్స్ ఇండికేటర్స్ ) గురించి కూడా ఈ సమావేశాల్లో చర్చించాలన్నారు. అన్ని శాఖలు తమకు కేటాయించిన బడ్జెట్ వివరాలను మండలాల వారీగా నివేదికలు సిద్ధం చేసి సి పి ఒ కి అందజేయాలన్నారు. నియోజకవర్గ మరియు జిల్లా స్థాయిల్లో ఖచ్చితమైన వివరాలతో ప్రెస్ మీట్‌లను నిర్వహించాలన్నారు. సేవా రంగం అభివృద్ధి చెందితేనే తలసరి ఆదాయం పెరుగుతుందన్నారు. సేవా రంగానికి సంబంధించిన అన్ని శాఖలు జిడిడిపి, తలసరి ఆదాయం పెంపు దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం సర్వీస్ సెక్టర్, మ్యానుఫాక్చరింగ్ సెక్టార్ ల అభివృద్ధి చేయడం పై దృష్టి పెట్టిందని కలెక్టర్ తెలిపారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ బడ్జెట్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్ కి సంబంధించి పూర్తిస్థాయి వివరాలను అధికారులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ , సిపిఓ భారతి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గర్భాశయ ముఖా క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్ తీసుకోవాలి







డాక్టర్ హరిత

**అపోహలు వీడి తప్పనిసరి హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించాలి**

**ప్యాపిలి మార్చి 25 (సీమ కిరణం న్యూస్):** ప్రాణాంతక గర్భాశయ క్యాన్సర్ నివారణకు 14 సంవత్సరాల వయస్సు ఉన్న బాలికలు తప్పనిసరిగా వ్యాక్సిన్ తీసుకోవాలని వైద్య అధికారిని డాక్టర్ హరిత అన్నారు. ప్యాపిలి మండలంలోని జలదుర్గం పీహెచ్సీలో మంగళవారం డాక్టర్ హరిత ఆధ్వర్యంలో సూపర్వైజర్లు ఉమాదేవి, వెంకటేశ్వర్లు విద్యార్థినిలకు వ్యాక్సినేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హరిత మాట్లాడుతూ అపోహలు వీడి తప్పనిసరి హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించాలని పేర్కొన్నారు. లక్షలాది మంది మహిళలు యేటా ముఖ గర్భాశయ క్యాన్సర్ బారిన పడుతుండడంతో నివారణ చర్యల్లో భాగంగా ప్రభుత్వం ఉచిత వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యాసంస్థల్లో విద్యార్థినులకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి 14 సంవత్సరాల వయస్సు ఉన్న ప్రతీ బాలికకు వ్యాక్సినేషన్ ఇప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పి. రామచంద్రారెడ్డి, ఎమ్మెల్ హెచ్పిలు, ఏఎన్ఎంలు ఆశాలు, విద్యార్థినిలు, విద్యార్థినిల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కొచ్చెరువు గ్రామంలో అక్రమ గ్యాస్ స్టాక్ పాయింట్ సీజ్ చేసిన ఎమ్మెల్యే కోట









**డోన్ టౌన్, మార్చి 25,(సీమ కిరణం న్యూస్):** మండలంలోని కొచ్చెరువు గ్రామంలో అక్రమంగా నడుస్తున్న హెచ్ పి మరియు భారత్ గ్యాస్ గోదాం మరియు స్టాక్ పాయింట్‌పై అకస్మిక తనిఖీలు నిర్వహించిన సందర్భంగా, అక్కడ గ్యాస్ సిలిండర్లను బ్లాక్‌లో విక్రయిస్తున్నట్లు తెలిసింది. ఈ విషయాన్ని తెలుసుకున్న వెంటనే, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా వెంటనే చర్యలు తీసుకోవాలని, అక్రమ గోదాంను సీజ్ చేయాలని ఆదేశించారు.ప్రజలకు అవసరమైన సేవల్లో అవకతవకలు జరుగుతున్న ఈ తరుణంలో, ఇలాంటి అక్రమ కార్యకలాపాలు ప్రజలను మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ప్రజల సమస్యలను అత్యంత ప్రాముఖ్యతతో పరిగణిస్తూ, తక్షణమే వ్యవహరించిన ఎమ్మెల్యే కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు..

# అంగరంగ వైభవంగా ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ట




ఘనంగా కోదండ రామస్వామి ఆలయం ధ్వజ స్తంభ మరియు నవగ్రహ విగ్రహాలు, నాగ ప్రతిమల ప్రతిష్ట




**వెల్దుర్తి, మార్చి 25, (సీమ కిరణం న్యూస్) :**కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం సూదపల్లె గ్రామంలోని పురాతన కోదండ రామ స్వామి ఆలయంలో నూతన ధ్వజ స్తంభం ప్రతిష్ట మరియు శివాలయంలో నవగ్రహ ప్రతిష్ట, మరియు లింగమయ్య కట్ట దగ్గర నాగ ప్రతిష్టలు సూదపల్లే గ్రామ పెద్దలు, ప్రజల ఆధ్వర్యంలో వేదపండితుల దిశానిర్దేశంలో,మంగళ వాయిద్యాలు, జై శ్రీరామ, నమః శివాయ నామ సంకీర్తనతో వేదపండితులు, పీఠాధిపతుల ఆశిర్వచనంలతో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో కోదండరామ స్వామి ఆలయ ధ్వజ ప్రతిష్ట , నవగ్రహ ప్రతిష్ఠ, నాగ ప్రతిష్టలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పౌరాణిక నాటకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు వృషభ బండలాగుడు పోటీలు సూదెపల్లే గ్రామ పెద్దలు, దాతల సహకారంతో నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో శివ జీవైక్య మఠాధిపతి ఎల్లప్ప స్వామి గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సాహితీ వేత్త నల్లా నరసింహమూర్తిని సన్మానించిన సి.వి రామన్ స్కూల్ చైర్మన్ రవణం వేణుగోపాలరావు



**అమలాపురం ప్రతినిధి మార్చి 25 (సీమ కిరణం న్యూస్):**రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఉగాది పర్వదినాన ఉగాది పురస్కారాన్ని పొందిన అమలాపురం పట్టణానికి చెందిన శ్రీ.శ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు సాహితీ వేత్త "నడక కవి,""అక్షర ప్రవీణ"నల్లా నరసింహమూర్తిని ఈ రోజున అమలాపురం సివి రామన్ స్కూల్ చైర్మన్ రవణం వేణుగోపాలరావు ఆధ్వర్యంలో నరసింహ మూర్తిని స్కూల్లో ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా వేణుగోపాలరావు మాట్లాడుతూ అమలాపురం పట్టణంలో నాలుగు దశాబ్దాలుగా అక్షర శ్రామికుడు గా అక్షరాలను ఆభరణాలుగా మలిచిన ప్రతిభావంతుడు నరసింహమూర్తి అని అన్నారు. ఆయన సృష్టించిన సాహితీ ప్రక్రియలు యువకవులు ఎంతోమంది రాస్తున్నారని ఆయన అన్నారు. నడక ఆరోగ్యం అనే అంశంపై 117పుస్తకాలు రచించి నడక ఉద్యమంలో తనదైన కొత్త ముద్ర వేసుకున్నారని అన్నారు. ఆయన రచనలు సాహితీ రంగంలో సుగంధమై పరమళిస్తున్నాయని అన్నారు. లయస్సు క్లబ్ అధ్యక్షులు సూదా గణపతి మాట్లాడుతూ నరసింహమూర్తి కలం తెలుగు సాహితీరంగంలో వెలుగునిస్తూ కవులకు ప్రేరణ గా నిలుస్తుందని రాబోయే తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని కవిని అభినందించారు. రెండు దశాబ్దాలుగా వాకర్స్ క్లబ్ కు అంకితభావంతో సేవలు చేస్తున్నారని అయన అన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ వి. కేశవ, నడిపూడి వాకర్స్ క్లబ్ ట్రెజరర్ నిమ్మకాయల సురేష్, స్కూల్ విద్యార్థులు పాల్గొని అవార్డు గ్రహీత నరసింహమూర్తిని అభినందించారు.

